# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 02 మార్చి, 2026 | పేజీలు :06


# వైభవంగా మల్లిఖార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన

ఘనంగా మల్లన్నకు పట్నాలు, కల్యాణ మహోత్సవం

మూర్మూర్ కొమురన్న జాతరలో భక్తుల మొక్కులు



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్‌లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీమల్లిఖార్జునస్వామి విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, హోమాది అభిషేక పూజలతో స్వామి వారి విగ్రహంతోపాటు గణపతి, సుబ్రహ్మణ్య, కేతమ్మ, మేడలమ్మ, శివనందీశ్వర, ముత్యాల పోచమ్మ, మదన పోచమ్మ, గంగాదేవి, రేణుకా ఎల్లమ్మ విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన చేపట్టారు. ఈ ఉత్సవంలో మూర్మూర్ గ్రామ ప్రజలతోపాటు అంతర్గాం, పాలకుర్తి మండలాలు, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల

# ప్రజల కోసం ప్రజాపక్షాన పోరాటం కొనసాగిస్తా

మాజీ మావో-యిస్టు నాయకుడు బండి ప్రకాష్

**ప్రజాపక్షం/మందమర్రి :** సిద్ధాంతాలు ఎప్పటికీ చావవని, ప్రజాపక్షాన నిలబడి చేసే పోరాటం ఎన్నటికీ ఆగదని మాజీ మావోయిస్టు నాయకుడు బండి ప్రకాష్ స్పష్టం చేశారు. 40 ఏళ్ల అజ్ఞాత జీవితం తర్వాత జనజీవన స్రవంతిలోకి వచ్చిన ఆయనకు మందమర్రి పట్టణంలోని సిఇఆర్ క్లబ్‌లో పాత మిత్రుల ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన, పీడిత వర్గాల కోసం దశాబ్దాల పాటు సాగించిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా తన వంతు కృషి కొనసాగిస్తానని పునరుద్ఘాటించారు. అంతకుముందు బండి ప్రకాష్ దంపతులతో పాటు మావోయిస్టు ఉద్యమం నుంచి వచ్చిన అబ్బాసి నారాయణ దంపతులను తరువాయి 2లో





# రోడ్డుపైనే దుకాణాలు, మురికి నీరు

## అడెల్లి ప్రయాణికులకు ఇబ్బందులు..

ప్రజాపక్షం/సారంగాపూర్ : ప్రతి ఆదివారం వేల సంఖ్యలో శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి తరలివచ్చే భక్తులు ఇటు దుకాణాలతో, అటు మురికి నీరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలోని ఆలయ ముఖద్వారం ఇరుకుగా ఉండటంతో పాటు దుకాణదారులు రోడ్డుపైనే కొబ్బరికాయలు తదితర పూజ సామాగ్రి విక్రయిస్తు వచ్చి పోయే ప్రయాణికులకు, భక్తులకు ఆటంకం కలుగుతుండగా ఆలయ సమీపంలోని కోనేరు వద్ద గత కొంతకాలంగా రోడ్డుపైనే మురికి నీరు పారుతున్నా ఇటు అధికారులు గానీ అటు పాలక మండలి గాని ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆదివారం 50 నుండి లక్ష వరకు భక్తులు తరలివచ్చి అమ్మవారి సన్నిధిలోని పవిత్ర కోనేతటి నీటి ద్వారా పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై ఉన్నటువంటి కల్వర్టును అక్రమార్కులు మూసివేయడంతో ఈ సమస్య తలెత్తుతోంది గతంలోనూ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇంతవరకు చర్యలు లేకపోవడం పై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు భక్తులు, ఇకనైనా సంబంధిత అధికారులు ఈ దుకాణదారుల నుండి, ఇటు మురికి నీరు నుండి విముక్తి కలిగించాలని భక్తులు కోరుతున్నారు.

# ఎరుకల కుటుంబానికి న్యాయం చేయాలి

రామాలయం పేరిట ఎరుకల కుటుంబాన్ని వెలివేయడం అన్యాయం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో కేతిరి సారయ్య ఎల్లమ్మ కుటుంబం ఊరి బయట గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు రామాలయం నిర్మిస్తామని ఈ స్థలం నుండి వెళ్లిపోవాలని బెదిరింపులకు పాల్పడుతూ ఎరుకల కుటుంబం తరువాయి 2లో



2

# సైనిక్ స్కూల్‌కు నలుగురు విద్యార్థులు అర్హత

## మాదిగ అమరవీరుల దినోత్సవం

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో మాదిగ అమరవీరుల దినోత్సవం గ్రామ సర్పంచ్ కొలపాక రాధ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముప్పై సంవత్సరాల క్రితం 20 మంది యువకులతో ఎమ్మార్పిఎస్ స్థాపించి నేటికి ముప్పై సంవత్సరాలు దాటింది. ఎస్సీలలో ఉన్న 59 కులాలతో రిజర్వేషన్ ఫలాలు సమానంగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే ఎమ్మార్పిఎస్ స్థాపించారని అన్నారు. వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంగా ఎన్నో సామాజిక ఉద్యమాలు చేయడం జరిగిందని, వర్గీకరణ పోరాటంలో మాదిగలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మార్చి ఒకటిన అమరులైన మాదిగలను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి మీసాల సాయిలు, వార్డు సభ్యులు తోట మల్లయ్య, మంగళపల్లి లచ్చం, మాదిగ కుల సంఘ సభ్యులు మోదిగం రాజనర్సయ్య, మోదిగం మధు, బెజ్జంకి రమేష్, చంద్రయ్య, రమేష్, రవీందర్, మోదిగం రాజు, నరేష్, సురేష్, గంగారాం పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో 3న హోలీ



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలో మార్చి రెండోతేదిన కామదహనం జరుగుతుందని 3తేదిన హోళిపండుగ జరుపబడునని పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ పంతులు ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. కొందమంది వివిధ తేదిలలో జరుపుకుంటున్నారని శాస్త్రీయపద్ధతి ప్రకారం ఎల్లారెడ్డిపేటలో మార్చి మూడున హోళిపండుగను జరుపుకోవాలని గ్రామ పురోహితులు సూచించారు.

## ప్రజాపక్షాన పోరాటం కొనసాగిస్తా

(మొదటిపేజి తరువాయి)

డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ గతంలో మావోయిస్టులను శవాల రూపంలోనే చూసే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారు సజీవంగా ప్రజల ముందుకు వచ్చి సామాజిక బాధ్యత తీసుకోవడం శుభపరిణామమని పేర్కొన్నారు. వారి మేధస్సు, ఆలోచనా విధానం సమాజ అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ నల్లాల ఓదెలు, మాజీ కార్మిక మంత్రి బోడ జనార్ధన్, కార్మిక నాయకులు జనక్ ప్రసాద్, పార్వతి రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, గురిజాల రవీందర్, మిట్ట లక్ష్మణ్, హెచ్ రవీందర్, వై సత్యనారాయణ పాల్గొన్నారు.

## వైభవంగా మల్లిఖార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన

(మొదటిపేజి తరువాయి)

నుంచి భక్తులు వేలాది మంది తరలివచ్చారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మల్లిఖార్జునస్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. స్వామి వారికి నూతన ఆలయాన్ని నిర్మించడం సంతోషకరంగా ఉందన్నారు. అదేవిధంగా గతనెల 27 నుంచి ప్రారంభమైన మూర్మూర్ కొమురన్న జాతరకు వేలాది మంది భక్తులు తరలివచ్చినట్లు శ్రీకొమురన్న జాతర మల్లిఖార్జున దేవస్థాన ఆహ్వాన కమిటి కార్యనిర్వాహకులు గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు.

స్వామివారికి దృష్టి కుంభం, మైలలు తీయుట, రుద్రాభిషేకం, బియ్యం, సుంకు పెద్దపట్నం, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆదివారం ఉదయం జంగమ మహేశ్వరులచే శ్రీమేడలా దేవి కేతమ్మ సహిత శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని అభిషేకాలు, హోమా లు, పసుపు, కుంకుమలతో పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం, ఒగ్గు కథ ప్రదర్శనలు, అన్నదానం కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించినట్లు గోపు అయిలయ్య యాదవ్ తెలిపారు.

## ఎరుకల కుటుంబానికి న్యాయం చేయాలి

(మొదటిపేజి తరువాయి)

నివాసం ఉండే గుడిసెను కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ, రాష్ట్ర కన్వీనర్ అంబాల శారద, రాష్ట్ర కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, మొగుళోజు శారదతో పాటు పెద్దపల్లి జిల్లా ప్రజాసంఘాల నాయకులు ఆ కుటుంబం నివసిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం అప్పటి గ్రామ సర్పంచ్ వెంకట్రావ్ ఎరుకల కుటుంబానికి ఊరి బయట తన సొంత పనికి రాని నాలుగు గుంటల భూమిని నివాసం ఉండడానికి ఇవ్వడం జరిగింది. అప్పటినుండి నిరుపేద ఎరుకల కుటుంబం గుడిసె ఏర్పాటు చేసుకొని పందులను కాచుకుంటూ జీవనోపాధిని పొందుతున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో రామాలయం పేరిట గుడి కడతామని కొందరు వ్యక్తులు ఎరుకల కుటుంబం గుడి పక్కన ఉండవద్దనే ఉద్దేశంతో ఎరుకల కుటుంబానికి చెందిన చిన్న జాతి వారు ఆ స్థలాన్ని విడిచి వెళ్లాలని ఇబ్బందులు పెడుతున్నారు. గతంలో ఎవరు లేని సమయంలో గుడిసెను తగలబెట్టరని ఆ గుడిసెలో 30 పందులు సజీవజీవ దహనం అయ్యాయని ఇప్పటివరకు ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోలేదని వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం లేదన్నారు.

కొందరు గ్రామ పెత్తందారులు కలిసి ఆ కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేయాలనే ఉద్దేశంతో రాముని గుడి పేరిట గుడి పక్కకు ఎరుకల కుటుంబం నివాసం ఉండవద్దని చిన్న చూపుతో వివక్షపూరితంగా వీరి కుటుంబాన్ని ఎల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కావున సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎరుకల కుటుంబాన్ని గ్రామం నుండి వెలివేయడానికి ప్రయత్నాలు చేస్తున్న గ్రామ పెత్తందారులపై తగు చర్యలు తీసుకొని వారికి దానం ఇచ్చిన స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కేపీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య ఉన్నారు.

## అభివృద్ధి పనుల వల్లే ఇంటర్నెట్ సేవలకు అసౌకర్యం

### కొద్ది రోజుల్లో సమస్య పరిష్కారం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఇంటింటికి ఇంటర్నెట్ ఇవ్వడం జరిగిందని దాదాపు 13 నెలల నుండి ఈ సేవలో అంతరాయం లేకుండా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యంలో మంథని నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా డ్రైనేజీ కాలువలు చేయడం, రోడ్లు వెడల్పు చేయడం ద్వారా అండర్ గ్రౌండ్‌లో ఉన్న కేబుల్ తెగిపోవడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు అధికారులు గుర్తించి సరి చేయడం జరుగుతుందని బాలాజీ తెలిపారు.ఈ సమస్య కొద్ది రోజులు కొనసాగుతుంది దీనిపై ఎలాంటి అపోహలు అనుమానాలు అవసరం లేదని ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమే నాణ్యమైన సేవలు అందించడానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయని పైలెట్ ప్రాజెక్టులో తెలుసుకోవడం జరుగుతుంది. అతి త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది మేము ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడడం జరుగుతుందని దీనికి గ్రామంలోని వినియోదారులు సహకరించాలనిగ్రామస్తులు ఎవరు అపోహలకు పోయి అనుమానాలు పెట్టుకోవద్దు. త్వరలో పూర్తిగా నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయిపై వివరణ టీ ఫైబర్ ఉన్నతాధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని దొడ్డ బాలాజీ ఒక ప్రకటనల ద్వారా తెలిపారు.

## ఓడేడ్‌లో వరుస దొంగతనాలతో భయం.. భయం!

**ప్రజాపక్షం/ముత్తారం :** వరుస దొంగతనాలతో ఆ గ్రామం భయంతో బిక్కుబిక్కుమంటుంది. ఒక్కసారి కాదు రెండుసార్లు కాదు ఐదు ఆరుసార్లు వరుస దొంగతనాలు జరిగిన దొంగల ఆచూకీ మాత్రం దొరకడం లేదు. దీంతో గ్రామంలో దొంగల భయం పట్టుకుంది రాత్రి అయితే చాలు భయంతో బిక్కు.. బిక్కు.. మంటుంది.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో గత కొద్ది నెలలుగా దొంగల భయం గ్రామస్తులను వణికిస్తోంది.వరుసగా జరుగుతున్న చోరీ ప్రయత్నాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారంతో ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. వరుస చోరీలు గ్రామంలోని పలు ఇళ్లలో దొంగలు తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశిస్తున్నారు. పండగలు, శుభకార్యాల కోసం ఊరెళ్లిన వారి ఇళ్లే లక్ష్యంగా ఈ దొంగతనాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.సీసీ కెమెరాల నిఘా కొన్ని ప్రాంతాల్లో దొంగల కదలికలు సీసీ కెమెరాలో రికార్డు అవుతున్నప్పటికీ దొంగల ఆచూకీ మాత్రం నేటికీ దొరకడం లేదు. దుండగులు ముఖాలకు ముసుగులు ధరించి, మారణాయుధాలతో తిరుగుతుండటంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసుల గస్తీ దొంగతనాల నేపథ్యంలో పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీని పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు. అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

## సైనిక్ స్కూల్‌కు నలుగురు విద్యార్థులు అర్హత

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలో వెలువడిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాలలో ఎలైట్ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ కమ్మర్‌పల్లికి చెందిన నలుగురు విద్యార్థులు క్వాలిఫైనట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలోనే మొత్తం 8మందికిగాను నలుగురు క్వాలిఫై అయి చరిత్ర సృష్టించారన్నారు. కాగా ముగ్గురు విద్యార్థులు శ్రీ విద్యాసాయి హైస్కూల్‌కు చెందిన వారు ఉత్తీర్ణులయ్యారని ఎస్సై అనిల్‌రెడ్డి అభినందించి సన్మానించారు. ఎలైట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సుంకరి సురేష్, విద్యాసాయి హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఇన్‌చార్జి పవన్ పాల్గొన్నారు.

## నిరంతరం పారిశుద్ధ్య పనులు



సర్పంచ్ నక్క రాజేశ్వరి-రాజయ్య

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీలో నిరంతరం పారిశుద్ధ్య పనులు కొనసాగిస్తామని గ్రామ సర్పంచ్ నక్క రాజేశ్వరిరాజయ్య అన్నారు. శుక్రవారంపల్లిలో సర్పంచ్ తోపాటు ఉపసర్పంచ్ కారుకూరి సతీష్, వార్డు సభ్యులు మెంత్రి దుర్గమ్మ, నర్సయ్య, వెల్పుల మణేశ్వరి శ్రీశైలం యాదవ్ ఆశ వర్కర్లు సరిత సిబ్బంది తో పరిశుభ్రత పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటుతో పాటు డ్రైనేజీలో పూడిక తీపిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులతోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆరె రవి,సంజీవ్ తల్లి ఐలమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ వెంట లక్కారం గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు లక్కం. ప్రభాకర్, తాళ్లపల్లి విష్ణు గౌడ్, బిల్లా హరీష్, మాదాసి రాజయ్య, మైపాల్ రెడ్డి, మాదాసి రూపేష్, ఒద్ది తిరుపతి, పంజాల టింకుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని హాసకొత్తూర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు, సర్పంచ్ నలిమెల రేవతి గంగారెడ్డి కలిసి ప్రారంభించి 100 మందికి కంటి పరీక్షలు చేసి ఐ డ్రాప్స్, మందులు అందజేశామన్నారు. అలాగే మోతిబిందు ఉన్న 22 మందిని కంటి ఆపరేషన్స్ తరలించనున్నామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, సెక్రటరీ రేవంతి గంగారెడ్డి, ట్రెజరర్ రమేష్, పృథ్వీరాజ్, సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఆర్మీ జవాన్ ప్రభాకర్‌కు ఘన స్వాగతం



**ప్రజాపక్షం / జన్నారం :** భారత సైన్యంలో 16 ఏళ్ల పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందిన జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన గోనె ప్రభాకర్‌కు ఆదివారం మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికారు. ఆయన స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఘనంగా సత్కరించారు. ర్యాలీ అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ప్రభాకర్ అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిత్రుడికి ఆర్థిక చేయూత..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** తమతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న బాల్య స్నేహితుడు నజీముద్దీన్ రెండు కిడ్నీలు ఫెయిల్ అయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని తనతో పాటు చదువుకున్న స్నేహితులు ఆర్థిక సహాయం చేశారు.ఖానాపూర్ మండల దిల్వార్పూర్ గ్రామానికి చెందిన నజీముద్దీన్ కు తమతో కలిసి 19992000 సంవత్సరంలో చదువుకున్న స్నేహితులందరూ కలిసి దిల్వార్పూర్ లో గల తన నివాసంకి వెళ్లి 30 వేల నగదు,అదే విధంగా 50 కేజీల బియ్యం బ్యాగ్ ని ఇవ్వడం జరిగింది.జన్నారపు శంకర్,వేల్పుల నవీన్ ,బుర్ర రమేష్ గౌడ్,ఎనగందుల నరేష్, లోకిని జూనీ,సట్ల శశిధర్,గట్ల రవి, అజార్ ,కత్తి మహేందర్,రాసమల్ల భద్రయ్య,కటకం సంతోష్ ,ఆకుల రవి,గడ్డి గణేష్ రెడ్డి, నరేష్, దాతృక లక్ష్మణ్ దిలావర్పూర్ గ్రామ ఉపసర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్,పాల్గొన్నారు.

## నిర్మల్ వైస్ చైర్మన్‌కు సన్మానం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి ని 199396 బి.ఎస్‌సి బీజెడ్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిత్రబృందం ఘనంగా సన్మానించింది.విద్యార్థి దశలో కలిసి చదివిన రోజులను గుర్తుచేసుకుంటూ స్నేహితులు అభినందనలు తెలియజేశారు .ప్రజాసేవలో మరింత ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,కంకేట్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రవణ్,ఉపాధ్యాయులు శ్రీనివాస్,మధుకర్,కృష్ణ గౌడ్ ,శ్రీప్రియ, అనీషా ,విజయ, ఉషన్న,లెనిన్ బాబు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులు అప్రమత్తంగా ఉండాలి





**ప్రజాపక్షం / జన్నారం :** ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి జన్నారం మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, ప్రధాన కార్యదర్శి దుమల్ల ఎల్లయ్య కోరారు. గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు వేగంగా మారుతున్నందున అక్కడి చట్టాలు, నిబంధనలను కార్మికులు ఖచ్చితంగా పాటించాలని ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. ముఖ్యంగా యుద్ధానికి సంబంధించిన వీడియోలు, సున్నితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల ఆయా దేశాల ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యుద్ధ వాతావరణం తీవ్రమైతే స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. గల్ఫ్ లో ఉన్న వారు తమ కుటుంబ సభ్యులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ధైర్యం చెప్పాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా సహాయం అవసరమైతే తమ సమితి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్ధం సింగ్ కలరి ప్రథమ వార్షికోత్సవం



**ప్రజాపక్షం / కాసిపేట :** ప్రాచీన యుద్ధకళను పునర్నిర్మించి నేటి తరం పిల్లలకు బోధించడం అభినందనీయమని కలరి వ్యవస్థాపకులు ఆశాన్ యశ్వంత్ మహారాజ్ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని పల్లంగూడలో ఉద్ధం సింగ్ కలరి ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయుధ పూజ నిర్వహించి, కలరి ఫైట్ విద్యపై విద్యార్థులతో విస్తృత ప్రదర్శనలు చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో యశ్వంత్ మహారాజ్ మాట్లాడుతూ పూర్వీకులు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి సైనికులకు నేర్పిన ఈ కళను బ్రిటిష్ పాలకులు నిలిపివేశారని గుర్తు చేశారు. కలరి విద్య కేవలం కర్రసాము, కత్తిసాము వంటి నైపుణ్యాలకే పరిమితం కాకుండా ఆత్మరక్షణ, మానసిక వికాసం, ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడుతుందని వివరించారు. పల్లంగూడ వంటి గ్రామాల్లో ఇలాంటి విద్యను అభ్యసించడం గర్వకారణమని కొనియాడారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. గురు భూమన్న మహారాజ్, ఆచార్య కర్రెలి కలరి, ఈడి దుర్గ ప్రసాద్, తవక్కల్ ఫౌండర్ అబ్దుల్ అజీజ్, పల్లంగూడ సర్పంచ్ దుస్స విజయ చందు, బుగ్గగూడెం సర్పంచ్ నవనందుల పుష్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి



**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక విద్యా కమిషన్ చేసిన సిఫారసులను వెంటనే సవరించాలని తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా కమిషన్ చేసిన కొన్ని ప్రతిపాదనలు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల జీతభత్యాలపై కమిషన్ ప్రస్తావించడం దురదృష్టకరమని, దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవలో ఉండి, నిబద్ధతతో విధులు నిర్వహించే ఉపాధ్యాయుల వేతనాలను ఇతర శాఖలతో పోల్చి కించపరచడం సరికాదని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. వేతనాల అంశం కంటే పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, కంప్యూటర్ల ఏర్పాటు, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించే అంశాలపై కమిషన్ దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించి, కొత్త పిఆర్‌సిని విడుదల చేయాలని కోరారు. ఈ డిమాండ్‌కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్, రాష్ట్ర నాయకులు బాదావత్ ప్రకాష్ నాయక్, రాములు నాయక్ మద్దతు తెలిపారు.

## గాయత్రి మహా యజ్ఞ పూర్ణాహుతి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** గాయత్రి పరివారం ఆధ్యాత్మిక సౌరభాలను ప్రజల్లో పెంపొందిస్తోందని సిర్పూర్ ఎంఎల్‌ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కొనియాడారు. కాగజ్ నగర్ పట్టణంలోని న్యూ కాలనీలో గల గాయత్రి మందిరంలో రెండు రోజులుగా నిర్వహించిన 24 కుండముల గాయత్రి మహా యజ్ఞం ఆదివారం పూర్ణాహుతితో ముగిసింది. ఎంఎల్‌ఏ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వైదిక సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజంలో సత్సంకల్పాలు పెంపొందించడంలో గాయత్రి పరివారం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మందిర నిర్వాహకులు ఎంఎల్‌ఏను ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్ రావు, ఎస్‌పియం జిఎం మాజేటి అనిల్ కుమార్, పొలాడి హనుమంతరావు, రామకృష్ణ, లోకేష్ కుమార్ పాల్గొన్నారు.



## అన్నదాన సేవలకు సహకరించాలి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో శబరిమల సమీపంలోని నారాయణతోడ్ వద్ద ప్రతిరోజూ అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు టివి పుల్లం రాజు తెలిపారు. ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని వాసవి మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ సొంత అన్నదాన మందిరంలో అయ్యప్ప స్వామి ఆలయం తెరిచి ఉన్న అన్ని రోజులూ ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర కార్యదర్శి దుశెట్టి భాస్కర్, కోశాధికారి పోతురాజుల రమేష్, గురుస్వామి ఎనగంటి బిక్షపతి, ఈదులపల్లి జ్యోతిష్, కుంచాల విజయ్ కుమార్, కారం సాయి కృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ స్ కమిషనర్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి నీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందని, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతుందని మహిమాన్విత వన దుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు.

## యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య



**ప్రజా పక్షం / రెబ్బన :** రెబ్బన మండల కేంద్రానికి సమీపంలోని రాజారాం గ్రామంలో పూదరి కిరణ్ (32) అనే యువకుడు శనివారం రాత్రి తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు సమాచారం. కుటుంబ సభ్యులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని ఎస్‌ఐ వెంకటకృష్ణ పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎస్‌ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / జన్నారం :** ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుగ్గులావత్ సంగీతా రవి నాయక్, నిర్వాహకులు చిందం చంద్రయ్య కోరారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీలో ఆదివారం కరీంనగర్ సన్రైస్ ఆసుపత్రి యజమాని నూతి వెంకటేష్, చందు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రమణి, డాక్టర్ దేవా శ్రీను ఆధ్వర్యంలో 152 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించిన వారికి కరీంనగర్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందిస్తామని వెల్లడించారు. పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జన్నారం మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్, తిమ్మాపూర్ ఉపసర్పంచ్ వేముల నాగేష్, డైరెక్టర్ ప్రదీప్, నాయకులు జునుగురి మల్లయ్య, చిందం శ్రీనివాస్, దేవ రాజమౌళి, వార్డు సభ్యులు బోర్లకుంట శివశంకర్, చిందం స్వప్న, పెరుగు కృష్ణవేణి, అజ్మీరా దేవిక, డాక్టర్ మల్లేష్, గోవింద నాయక్, ప్రోగ్రామ్ మేనేజర్ కొంతం రాజశేఖర్, కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఎంఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శ్రీరాంపూర్ పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం భవనంలో ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. 1994లో ఆవిర్భవించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎస్‌సిలలోని 59 కులాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలు సాగిస్తోందని గుర్తు చేశారు. వర్గీకరణ సాధనలో ప్రాణ త్యాగం చేసిన వారి ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజ్యాధికారం దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ, రాష్ట్ర నాయకులు గద్దల బానయ్య, చుంచు శంకర్ వర్మ, నక్క అంజన్న, నస్పూర్ పట్టణ అధ్యక్షులు అట్కపురం బచ్చల రమేష్, భూమయ్య పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ దరఖాస్తుకు గడువు పొడగింపు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు చివరి తేదీ ఫిబ్రవరి 28 కాగా ఈనెల మార్చి 10 వరకు పొడిగించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భూమేష్ ఓ ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. 6 నుండి 10వ తరగతి ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సర్పంచ్‌ల చొరవతో గుంతల పూడ్చివేత



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మెట్పల్లి నుండి ఖానాపూర్ వెళ్లే మార్గ మధ్యలో ఓబులాపూర్ గ్రామంలో రహదారి వెంబడి గుంతల మయం కావడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇరు గ్రామాల సర్పంచులు చొరవచూపి గుంతలను పూడ్చి వేశారు. ఆదివారం ఓబులాపూర్ సర్పంచ్ తోట మాధురి రాజిరెడ్డి, ఓబులాపూర్ తండా సర్పంచ్ లకావత్ కాంతి జవహర్లాల్ లు ఆర్ అండ్ బి అధికారులదృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులను తొలగించారు. ప్రయాణికులు వాహన చోదకులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సమస్యకు పరిష్కారం చూపిన ఇరు గ్రామాల సర్పంచులకు, ఆర్ అండ్ బి అధికారులకు వాహన చోదకులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్‌పి హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్




**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం సైన్స్ ఫేర్ ను మ్యాక్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాక్స్ అకాడమీ చైర్మన్ మ్యాక మహేష్ మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫేయిర్ నిర్వహించామని, ఆధునిక ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక రంగంలో విజేతలుగా తీర్చిదిద్దాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ అంశాలను ఆయనతో పాటు వ్యక్తిత్వ వికాస నిపుణులు విజయరఘురామరాజు, AI నిపుణులు గజ్జల అశోక్‌లు తిలకించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులను అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు అందించారు. పాఠశాల ఉపాధ్యాయులను మల్యాల గ్రామ సర్పంచ్ బొట్ల జయప్రసాద్ ఘనంగా సన్మానించారు.

## టీచర్ల వేతనాలను ప్రస్తావించడం విడ్డూరం

**ప్రజాపక్షం/రాయికల్ :** విద్యా కమిషన్ చేసిన సిఫార్స్‌లో టీచర్ల వేతనాల గురించి ప్రస్థావించడం విడ్డురంగా ఉందని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ రాయికల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, రాపర్తి నర్సయ్యలు అన్నారు. రాయికల్ లో ఆదివారం జరిగిన మండల శాఖ సమావేశం జరిగింది. విద్యా కమిషన్ రాష్ట్రంలో విద్యభివృద్ధి కి చేపట్టాల్సిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సింది పోయి ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతిసే విధంగా ప్రభుత్వానికి సిఫార్స్ చేయడం అన్యాయం అన్నారు. పెండింగ్ లో ఉన్న డిఎలు, పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి. సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగుల డిఎ ఏరియల్స్ అందజేయాలని ఎన్నికల మేనిపెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యక్షులు చెట్పల్లి బాపూరావు, సిలివేరి రమేష్, రాము పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమద్ది రమేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ లక్ష్య సాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలపాటు కొనసాగిన న సామాజిక ఉద్యమంలో జాతి కోసం ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులను స్మరిస్తూ సామాజిక ,సమానత్వపు పోరులో మాదిగల ఆస్తిత్వపు ఆత్మగౌరవ జెండాను పట్టి జాతి భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంన వదిలి పెట్టి పాలకుల మోసాన్ని సహించక న్యాయమైన హక్కుల యుద్ధంలో నేలకొరిగిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పుదామన్నారు. వారి జ్ఞాపకాలను మనసునిండా స్మరించుకోవాలని వారు కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెవులమద్ది హన్మాండ్లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనలో మాదిగ అమరవీరుల త్యాగం మరువలేదని వర్గీకరణ ఫలాలు యువతి యువకులకు సమాజంలో విద్య కీలకమని యువతి యువకులు విద్య రంగంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నవీన్, రాపల్లె గ్రామ అధ్యక్షులు మారంపెల్లి అర్జున్, మండల అధికార ప్రతినిధి చిర్ర మల్లేష్, మండల ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు చెవులమాద్ది హన్మాండ్లు, నక్క విజయ్, జెరిపోతుల నరేష్, చిర్ర దిలీప్ న్యాయవాది, చెవులమద్ది గంగామల్లు,సామజిక సేవా కార్యకర్త గంగాధర మధుసూదన్, చెవుల మాద్ది రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధర నరేష్, చంద్రయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ఆదివారం సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ న్యాయవాది తాండ్ర సురేందర్ పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది సురేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు ఆశయాలను ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని నిర్వహిస్తున్న అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమంలో పాల్గొనందుకు సంతోషంగా ఉందని అన్నారు . అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా ఎన్నో సేవలందించి చిన్న చిన్న రాష్ట్రాల ధ్వారా దేశం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే సాధ్యమైందని గుర్తు చేశారు . అనంతరం న్యాయవాది విశాల్ ఆదిత్య రావు మాట్లాడుతూ అంబేద్కర్ స్మరణతో అంబేద్కర్ భావజాలం అన్ని వర్గాలకు తీసుకెళ్లడం గొప్ప కార్యక్రమని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతుందని రాజకీయ ముసుగులో న్యాయవాదులకు కూడా ప్రాణహాని,పొంచి ఉందని న్యాయాన్ని కాపాడే వారికే బెదిరింపు మాటలని అంబేద్కర్ సాక్షిగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చిర్ర దిలీప్, న్యాయవాది చిన్నాడి విశాల్ ఆదిత్య రావు, న్యాయవాది కాసం, న్యాయవాది పడాల సుదర్శన్, న్యాయవాది సంతోష్,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్, శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరి కొండ తిరుపతి, మండల నాయకులు కట్ట లక్ష్మణరావు, కిష్టంపేట రమేష్ రెడ్డి, జనప అశోక్, గంగాధర్, సామాజిక సేవ కార్యకర్త సాతర్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్, మద్దూరి నవీన్, కొండ్ర చంద్రయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ని సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంథని పట్టణంలోనీ శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఇటీవల జరిగిన స్థానిక,పురపాలక ఎలక్షన్లలో గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు ఆశీర్వదించి గెలుపొందిన ఆర్యవైశ్య సోదరులకు వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ ఉపసర్పంచ్ రాకేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లో ప్రజలు మాపై ఉన్న నమ్మకంతో మమ్మల్ని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకై నిరాతరం కృషి చేస్తూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో మచ్చుపేట గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగెల నా వంతు కృషి ఉంటుందని తెలియజేస్తు. ఆర్యవైశ్య ముద్దుబిడ్డగా ఎలక్షన్లో గెలుపొందిన వైశ్య సోదరులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా ఆర్యవైశ్య సంఘం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



## వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం జరుగుతుందని ఆదిశగా ఆర్ఎస్ఎస్ గత 100 సంవత్సరాలుగా నిత్య శాఖ మాధ్యమంగా కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ్ గంట తిరుమల్ జీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయ మైదానంలో జగిత్యాల నగర మహా సాంఘిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 23 శాఖలకు చెందిన 500 మంది స్వయం సేవకులు ఒకే చోటుకు చేరి నిత్య శాఖ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరమల్‌జీ హాజరై మాట్లాడుతూ ఈ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. శక్తివంతమైన భారతదేశం ద్వారానే ప్రపంశ శాంతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల నగర సంఘచాలక్ పురుషోత్తం, నగర కార్యవాహ్ రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, సుమన్ ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ భీమా సంతోష్ సుజాత దంపతుల కుమార్తె చందన వివాహం ఇటీవల జరగగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం మల్లన్న పేట గ్రామంలోని వారి నివాసంలో నూతన వధూవరులను కలిసిఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రానికి చెందిన నల్ల విక్రమ్ రెడ్డి, సోదరుని వివాహం ఇటీవల జరగగా వారి నివాసంలో నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించారు. తిరుమలాపూర్ (పిడి ) గ్రామ సర్పంచ్ కాస అంజలి గంగాధర్ దంపతుల కుమారుని వివాహం ఇటీవల జరగగా తిరుమలాపూర్ గ్రామంలోని నివాసంలో నూతన వధూవరులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని మహిళా గ్రామైక్య సంఘ భవనం పునర్నిర్మాణం కొరకు మహిళా సంఘం సభ్యులు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్లింగ్ బిలో సత్తాచాటిన విద్యార్థి




**ప్రజాపక్షం/రామడుగు :** విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన స్పెల్లింగ్ బి జోనల్ స్థాయి పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత తృతీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్, బోధన్ జిల్లాల జోనల్ స్థాయి పోటీలను ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ పోటీల్లో అన్విత రాపిడ్ రౌండ్‌లో తృతీయ స్థానంలో నిలిచింది. నిర్వాహకులు మెమొంటో, మెడల్ తో అన్వితను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ నిర్వాహకులు, పేరెంట్ పాల్గొన్నారు.

## వైస్ చైర్‌పర్సన్‌కు గౌడ యువజన సంఘం సన్మానం

**ప్రజాపక్షం/చొప్పదండి :** మున్సిపల్ ఎన్నికల్లో చొప్పదండి గౌడ సామాజిక వర్గానికి చెందిన వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్‌లను గౌడ యువజన సంఘం సభ్యులు సన్మానించారు. వారు పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం..



**ప్రజాపక్షం/బైంసా :** గ్రామాల్లో గ్రామీణ వైద్యుల సేవను అభినందనీయమని బైంసా ప్రముఖ వైద్యులు ముత్యం రెడ్డి,వనజ అన్నారు.ఆదివారం గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ల ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముధోల్ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జేభాజీ నర్సింలు,ప్రధాన కార్యదర్శి భాస్కరోళ్ళ కృష్ణ,ఉపాధ్యక్షుడు రాజు,కోశాధికారి సంజీవ్,సిద్ధిక్,రవీందర్,గంగాధర్,భీమ్‌రావు,సాయి రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల జీతాలపై విద్యా కమిషన్ రిపోర్ట్ అభ్యంతరకరం

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్

**ప్రజాపక్షం / గజ్వేల్ :** ఉపాధ్యాయుల జీతాలపై విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు అభ్యంతరకరమని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ లోని కొన్ని అంశాల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నామని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టు పరిశీలిస్తే పల్లెల్లోని మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల మూసివేతను చట్టబద్ధం చేస్తున్నట్లు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఆయా పాఠశాలల సమస్యలకు పరిష్కారం చూపకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుండగా, ఆ డైరెక్షన్లోనే ఈ కమిటీ పని చేసిందని తెలిపారు. ఏ కమిషన్ అయినా ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిపాదించే ముందు ప్రస్తుత వ్యవస్థలోని లోపాలు, కారణాలు చూపుతూ ప్రత్యామ్నాయ వ్యవస్థను ప్రతిపాదిస్తుందని గుర్తు చేశారు. కానీ తెలంగాణ విద్యా కమిషన్ ఆ విధంగా చూపలేదని చెప్పారు. సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో విద్యా పాలసీ రూపొందిస్తుంటే అది దేశంలోనే ఆదర్శంగా ఉంటుందని భావించగా, కమిషన్ దాని పరిధిలో లేని అంశాలను ప్రస్తావిస్తూ సమాజం దృష్టిలో టీచర్ల స్థాయిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 18 శాతం బడ్జెట్ ఇవ్వాలనే ప్రతిపాదన, టీచర్ల జీతాలు రేషనలైజ్ చేయాలని, ప్రతిభ ఆధారంగానే ప్రమోషన్లు ఇవ్వాలని సూచించడం కమిషన్ కు టీచర్లపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఇతర రాష్ట్రాల కన్నా తక్కువ జీతాలతో ఇక్కడ పని చేస్తుండగా, తెలంగాణలో ఎక్కువ జీతాలు ఉన్నట్లు చెప్పడం కమిషన్ అవగాహన రాహిత్యమని చెప్పారు. విద్యా కమిషన్ ఆ చట్టానికి తూట్లు పొడుస్తూ మండలానికి రెండు, మూడు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటును ప్రతిపాదిస్తూ రూ 6 వేల కోట్ల బడ్జెట్ ఇవ్వాలని అనడం దురదృష్టకరం కాగా, అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో ఎలా సాధ్యమని నిలదీశారు. పాఠశాల వ్యవస్థకి మూలమైన ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల మూసివేత నిర్ణయం మానుకొని ప్రస్తుత పాఠశాలలకు నిధులు కేటాయిస్తూ, పర్యవేక్షణ వ్యవస్థని పటిష్టం చేసి దశల వారీగా ప్రైవేట్ స్కూల్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## చాత్తాద శ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక నాయుడు వాడలో గలచాత్తాద శ్రీవైష్ణవ సంఘం లో నూతన జిల్లా,డివిజన్ కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా వకుళాభరణం మధుసూదన్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా వకులాళాభరణం కృష్ణమూర్తి,డివిజనల్ అధ్యక్షుడిగా దాస్యం డాక్టర్ కృష్ణస్వామి,ప్రధాన కార్యదర్శిగా అనంతశయనం మనోహరస్వామి లు ఎన్నుకోబడ్డారు.అనంతరం వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తోడు పడతానని ఈ సందర్భంగా తెలియజేశారు.గౌరవాధ్యక్షుడిగా దాస్యం లింబగిరి స్వామి తిరునగరి లక్ష్మ ణస్వామి,ఉపాధ్యక్షుడిగా వేణు పతి,తిరునగరి రమాదేవి,తిరునగరి వినోద్,ఆర్తి నరసింహస్వామి, మహిళా అధ్యక్షురాలుగా కాకుస్తం రమాదేవి,సంయుక్త కార్యదర్శిగా రంగశేఖర్,కార్తీక్ స్వామి,ఆర్థిక కార్యదర్శిగా తిరుక్కోవల సుదర్శన్,గౌరవ సలహాదారుగా తిరునగరి సురశేఖర్,సంయుక్త కార్యదర్శిగా శేషసాయి,రామకృష్ణ, విం జమర రాజు,కార్యవర్గ సభ్యులుగా ఆ సూరి రాము,ఆ సూరి గిరి,రేణుక రాకేష్,సుమంగళి,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ధర్మపూరి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా,నరసింహస్వామి,భరద్వాజ్,సుదర్శన్,వసుంధర ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** బాగాపూర్ గ్రామ శివారులో గల లక్ష్మి నారాయణ ఆలయంలో ప్రతి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండవ రోజున బ్రహ్మండంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కార్యక్రమాలు శాంతిపాఠం,మండపారాధన,పూజలు హోంమాలు చండీ హోమం లక్ష్మి నారాయణ వస్త్రా విగ్రహాలు మండపా ప్రవేశం,హారతి,ప్రసాద వితరణ నాలం సంతోష్,ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి బాగాపూర్ సర్పంచ్ వేద ప్రణీత్ రెడ్డి,ఆలయ అర్చకుడు నరసింహ స్వామి సమక్షంలో పూజ కార్యక్రమాల నిర్వాహన జరిగింది.భక్తులు గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని వేద ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.సోమవారం రోజున లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం అన్నదానం పల్లకి ఊరేగింపు ఏకాంత సేవా కార్యక్రమాలు ఉంటాయని భక్తులు ధన రూపేనా వస్తు రూపేనా సహాయ సహకారాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు తెలియజేశారు.ఆలయ కమిటీ సభ్యులు బాగాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సింహస్వామిని దర్శించుకున్న టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు నాశెట్టి



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లింబాచల శ్రీలక్ష్మి నర్సింహస్వామి దేవస్థానంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జొరా గ్రామసర్పంచ్ మెస్ కార్తీక్, ఉపసర్పంచ్ లింబయ్యలతో కలిసి గుట్టపైకి చేరుకుని స్వామివారి స్వామివారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. జిల్లా ప్రజల శాంతి, సౌఖ్యం, గ్రామాభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు నంబి లింబాద్రి శర్మ వారికి దీక్షా వస్త్రాలతో సన్మానం చేసి స్వామివారి ఆశీర్వాదాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుమన్‌కుమార్ మాట్లాడుతూ భక్తి విశ్వాసాలు మనసుకు ఆధ్యాత్మిక శాంతినిచ్చి సమాజ అభ్యున్నతికి దోహదపడుతాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, భీమ్‌గల్ యూనిట్ అధ్యక్షులు సృజన్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రామనాయకులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

## గిరిజనులు సాంప్రదాయ కోలాటాలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** చందూర్ మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద ఆదివారం కారేగాం తండా గిరిజనులు సాపంప్రదాయ కోలాటాలు నిర్వహించారు. హోలీ పండగకు ముందు రోజు తండాలలో లెంగి వేయటం ఆనవాయితీగా కొనసాగుతోందని కారేగాం తండా సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్‌సింగ తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. గిరిజనుల సాంప్రదాయ వేషధారణ, ఉత్సాహభరిత నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు చత్రుసింగ్, చందూర్ సర్పంచ్ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ చంద్రునాయక్, రాంబాబు, కార్బారి దళ్ సింగ్, దేవిసింగ్, అంబర్‌సింగ్, పెద్దలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎస్ఐ ఇస్మాయిల్‌ను పరామర్శించిన ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం / గజ్వేల్:** అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న రిటైర్డ్ ఎస్సై ఇస్మాయిల్ ను ఆదివారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ లో పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానిస్టేబుల్ స్థాయి నుండి ఎస్సై స్థాయి వరకు ఎదిగిన ఇస్మాయిల్ 37 ఏండ్లు పోలీస్ శాఖలో విధులు నిర్వహించినట్లు స్పష్టం చేశారు. ఎలాంటి మచ్చ లేకుండా సేవలందించిన ఆయనకు ప్రభుత్వం నుండి పెన్షన్, రిటైర్డ్ బెనిఫిట్స్ రాకపోవడంతో అప్పుల పాలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే అనారోగ్యం బారిన పడిన ఇస్మాయిల్ అప్పులు చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తుండగా, ప్రభుత్వానికి ఇంకా కనువిప్పు కలగడం లేదని విమర్శించారు. నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేసిన ఇస్మాయిల్ ను వివిధ కారణాలు చూపుతూ వేధించడం తగదని, దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఆయనకు అందాల్సిన పెన్షన్, ఇతర బకాయిలను చెఅండగా ఉంటామని పేర్కొంటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని వివరించారు.

## హిందుత్వం కోసం పోరాడిన మహావీరుడు ఛత్రపతి శివాజీ ..

### పాంగ్రీ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే పటేల్..



**ప్రజాపక్షం/బైంసా :** హిందూ సామ్రాజ్య స్థాపన కోసం ఛత్రపతి శివాజీ మహారాజ్‌త చేపట్టిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు.బైంసా మండలంలోని పాంగ్రి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమనికి అయన ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడారు.ఛత్రపతి చరిత్ర అప్పటి ఇప్పటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.ఔరంగజేబు లాంటి ఎందరో కృరులను గడగడ లాడించి హిందూ సామ్రాజ్యన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి శివాజీ అన్నారు.అటువంటి మహనీయుని విగ్రహన్ని రాజ కోటతో సహ పాంగ్రి గ్రామం లో ఆవిష్కరించడం శుభ పరిణామం అన్నారు.ఛత్రపతి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహా పోచమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలోని కామోల్ గ్రామంలో మహా పోచమ్మ తల్లి 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన తల్లికి చల్లని అంబళ్ళు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన యాత్రలో పాల్గొని భక్తులతో కలిసి ఊరేగింపుగా కార్యక్రమాన్ని కొనసాగించారు.స్థానిక ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఉత్సవం ఘనంగా కొనసాగిందని తెలిపారు.

## స్పెల్లింగ్ బి రాష్ట్రస్థాయి.. పోటీలో ప్రీతికి 3వ స్థానం

**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రమైన తానూర్ లోని వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని ప్రీతి రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీల్లో సత్తా చాటింది.ఆదివారం నిజామాబాద్ లోని డాక్టర్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన స్టేట్ లెవల్ స్పెల్లింగ్ బి పోటీల్లో 5వ తరగతి చదువుతున్న ప్రీతి అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 3వ స్థానాన్ని కైవసం చేసుకుంది.కఠినమైన పదాలను అలవోకగా ఉచ్చరిస్తూ స్పెల్లింగ్స్‌లో తనకున్న పట్టును నిరూపించుకున్న ఆమెను పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రతినిధులు అరవింద్ రెడ్డి,అవినాష్,ప్రిన్సిపాల్ కిరణ్మయి,విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.



## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** స్టేషన్‌ఘనపూర్‌లో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో జెడ్పీహెచ్‌ఎస్ పాలకుర్తి 10వ తరగతి విద్యార్థి ఎల్లబోయిన చరణ్‌రాజ్ పాల్గొని తన క్రీడా ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికవడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి క్రీడలు యాదాద్రి భువనగిరి జిల్లాలో మార్చి 1, 2వ తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన చరణ్‌ను పాఠశాల హెచ్‌ఎం పాయం శోభారాణి, ఉపాధ్యాయ బృందం రమేష్, సుమత, సోమల్లు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణలో మాదిగ అమర వీరుల త్యాగం వెలకట్టలేనిది



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ కొరకు జరిగిన పోరాటంలో మృతిచెందిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ మండల అధికార ప్రతినిధి ఆరూరి దయాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మృతిచెందిన మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రవి మాదిగ, అబ్బయ్య, నర్సింగరావు, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు అఖిల్, శ్రీనివాస్, శ్యామ్, అశోక్, కుమార్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ సమీపంలో ఉన్న కివి పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ డేను పురస్కరించుకొని కివి పాఠశాల యందు సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రారంభించి విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసినటువంటి 230 సైన్స్ ఎగ్జిబిట్‌లను ప్రతిబింబించేలా ద్వాదశ జ్యోతిర్లింగాలు, నవదుర్గలను కూడా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కూడా ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజినీ, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లు తొలగించడం అన్యాయం

**ప్రజాపక్షం/ నల్లబెల్లి :** అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెచ్చి ప్రజాపాలన అందిస్తామనీ ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం క్రమంగా తన పేదల వ్యతిరేక విశ్వరూపాన్ని ప్రదర్శించడమే ప్రజాపాలన అంటారా అని కుమారస్వామి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో వైనాల వీరస్వామి అధ్యక్షతన జరిగిన బిసి హక్కుల సాధన సమితి సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్, చేవెళ్ళలో ఇచ్చిన దళిత డిక్లరేషన్ , ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన వంటి హామీలను నమ్మి బహుజనులు ఓట్లేసి అధికారం అప్పగిస్తే, కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలలో ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశం దాహంతో ఉన్నోడికీ కనపడే ఎండమావిగా బోగస్ గా మార్చారన్నారు. అలాగే చేవెళ్ల డిక్లరేషన్ వలన కూడా ఎస్సీలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. హైడ్రా పేరుతో మూసీ నది ప్రక్షాళన పేరుతో ఇప్పటికే అనేక వందల ఇండ్లు కూల్చి ఆ కుటుంబాలను దిక్కు లేని వారిని చేశారన్నారు. ఎంఎల్‌ఏల పరిస్థితి నానాటికీ తీసికట్టులాగా ఉందన్నారు. ఇవన్నీ సరిదిద్దుకొంటేనే ప్రజాపాలన అవుతుందన్నారు. లేకపోతే ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు తీవ్రరూపం తీసుకొంటాయన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటున్న విషమ పరిస్థితి నుంచి బయటపడుతుందనుకొంటున్న తరుణంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజమైననిజమైన ప్రజాపాలన వైపు నడవాలన్నారు. ఈ సమావే శం ధర్మారం సాంబయ్య వైనాలజంపయ్య వైనాల మధు బొద్దుల దశరథం ముత్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మురికి వాడలు లేని నర్సంపేట మా లక్ష్యం

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట మున్సిపాలిటి పరిధిలో మురికి వాడలు లేకుండా చేయడమే తమ పాలక వర్గం లక్ష్యమని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు పట్టణ సంఘం ఆద్వర్యంలో జరిగిన అభినందన సభలో పాల్గొన్న చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ న ర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 30 వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూడడానికి అన్ని వార్డులు పర్యటిస్తున్నట్లు తెలిపారు. త్రాగు నీటి సమస్య, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి మొదటి పాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా పద్మశాలి బిడ్డగా పుట్టి నర్సంపేట చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, నర్సంపేట ప ద్మశాలి కుల బాంధవుల ఇంత పెద్ద ఎత్తు న అభినందన సభ ఏర్పాటు చేసిన కుల బాంధవులందరికీ రుణపడి ఉం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాశ్, గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాస రావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, స్థానిక కౌన్సిలర్ ములుకల వినోద సాంబయ్య, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు వెలుదండి స్వరూప, ప్రధాన కార్యదర్శి కోదాటి అనిత, కోశాధికారి గాజుల విమల, గోక రామస్వామి, కోదాటి వీరాస్వామి, గడ్డం రాజేందర్, పుట్టపాక రామస్వామి, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గాజుల రాము, తదితరులు పాల్గొన్నారు.

# న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హైస్కూల్‌లో సైన్స్ డే




**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** కరీమాబాద్ ప్రాంతంలో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్, కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి, ప్రత్యేకాధిగా వరంగల్ జిల్లా వడుప్సా గౌరవాధ్యక్షులు శ్యామ్‌లు హాజరయ్యారు. రవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడమే సైన్స్ ఫెయిర్ అని అన్నారు. శ్యామ్ మాట్లాడుతూ నిత్యం తరగతి గదిలో మాత్రమే పాఠ్యాంశాలను బోధించడం కా కుండా ప్రయోగాత్మకంగా పరిశీలనలో భాగంగా విజ్ఞాన ఉత్పత్తి కి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమంలో దా దాపుగా 450 మంది విద్యార్థిని, విద్యార్థులు 196 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడ ం సబిత మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ గుర్తుగా ప్రభుత్వం జాతీయ సైన్స్ డేగా ఫిబ్రవరి 28ని ప్రకటించిందని అన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని మేధో మదనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమ్మక్క గద్దె, సారక్క గద్దె, బ్లడ్ గ్రూపిం గ్, మ్యాథమెటికల్ మోడల్స్, సౌరశక్తి, భాషాంశాలు, భౌ తిక రసాయన శాస్త్రాలు, బోనాలు, బతుకమ్మ, తెలుగు పండగలు వంటి అనేక అంశాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వడుప్సా జనరల్ సెక్రటరీ రవి, ట్రెజరర్ టి జ్ఞానేశ్వర్ సింగ్‌లు హాజరై ప్రసంగించా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోంటిస్సోరి హైస్కూల్‌లో సైన్స్ డే వేడుకలు




**ప్రజాపక్షం/నెక్కొండ :** జాతీయ సైన్స్ డే సందర్భంగా స్థానిక మోంటిస్సోరి హైస్కూల్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న సివి రామన్ కనుగొన్న రామన్ ప్రభావంకు గాను దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ డే జరుపుకుంటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, పోస్టర్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధునిక సాంకేతిక, అంతరిక్ష పరిశోధనలు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య రంగాల్లో శాస్త్ర విజ్ఞానం ఎలా విప్లవాత్మక మార్పులు తెచ్చిందో విద్యార్థులు వివరణాత్మకంగా వివరించారు. ప్రధాన అతిథిగా హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ శాస్త్రం మనం దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, మూఢ నమ్మకాలను పారద్రోలుతూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో పరిశధనా స్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యకరమలు అవసరమని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే చిన్నప్పటి నుండే జిజ్ఞాస, ప్రశ్నించే స్వభావం ఉండాలని అన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని బలోపేతం చేశాయి.

## ఇన్నయ్య అరెస్టు దుర్మార్గం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ఇన్నయ్య అరెస్టు దుర్మార్గమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సాగరం గ్రామానికి చెందిన గాదె ఇన్నయ్య తండ్రి సోలోమాన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్నయ్యను రెండు నెలలకుపైగా అక్రమంగా అరెస్ట్ చేసి అనేక కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఆశ్రమంలోని పేద పిల్లలకు సహాయం చేస్తుంటే దాతలను కూడా బెదిరించడం దురదృష్టకరమన్నారు. ఇన్నయ్య జైలుకు వెళ్లిన తరుణంలో తల్లిదండ్రులు బెంగతో కన్నుమూయడం మరింత బాధాకరమన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులతో మాట్లాడి కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌వీ నాయకులు విజయ్‌కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, యువజన జిల్లా జిల్లా నాయకులు రాకేష్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం



**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జనగామ మున్సిపల్ నూతన చైర్మన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఆదివారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశ) కమిటి మెంబర్ బక్క శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టి ప్రధాన కార్యదర్శి నోముల రాజుగౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్, కౌన్సిలర్లు ఆరుట్ల లోకమంతరెడ్డి, విజయ్‌కుమార్, బూడిద జ్యోతి గోపి, మంత్రి సుమలత శ్రీశైలం, భాస్కర్, బాలా భార్వత్వాజ్, రజని క్రాంతి, ఉమారాణి యుగేందర్, అండాలు, సుశీల, రమేష్, అనిత వెంకటేశ్వర్లు, ప్రసాద్‌లను శాల్వలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్, యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

## గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండొద్దు



**ప్రజాపక్షం/కొడకండ్ల :** గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండొద్దని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఎంపీ కడియం కావ్య నిధుల నుంచి జీపీ నిధుల ద్వారా మంజూరు చేసిన పైప్ లైన్ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఎంపీ నిధులు రూ. 3లక్షలు కెటాయించినట్లు తెలిపారు. అలాగే జీపీ ద్వారా కూడా అదనపు లైన్‌లను వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండీ షన్న, ఏఎంసీ డైరక్టర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ యాకయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రవీందర్, వార్డు సభ్యులు, జీపీ సిబ్బంది, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.